ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.04.2024                                                    సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతీయ బ్యాంకింగ్ రంగ పరివర్తన ఒక అధ్యయనాత్మక అంశమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆయన ఈరోజు ముంబైలో రిజర్వు బ్యాంకు 90వ వార్షికోత్సవంలో పాల్గొన్నారు.
2. కచ్చ తీవు ద్వీపం అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మో దీ ఈరోజు డిఎంకెని తీవ్రంగా విమర్శించారు.
3. ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంలో మనీ లాండరింగ్ కేసుకి సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ని ఢిల్లీ కోర్టు ఈ నెల 15వ తేదీ వరకు జ్యుడిషియల్ కస్టడీకి పంపింది.
4. ఈరోజు నుంచి ప్రారంభమవుతున్న ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి కొత్త మార్పులు ఉండబోవని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.
5. భారతీయ జనతా పార్టీ ఎన్నికల మ్యానిఫేస్టో కమిటి సమావేశం ఈ ఉదయం నుంచి కొత్త ఢిల్లీలో జరుగుతోంది. కాగా, కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం ఈరోజు జరుగుతుంది.

**REV PM-MUMBAI VISIT (EARLY)**

భారతీయ బ్యాంకింగ్ రంగ పరివర్తన ఒక అధ్యయనాత్మక అంశమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకుల పునరుద్ధరణ కోసం ప్రభుత్వం 3 లక్షల 50 వేల కోట్ల రూపాయల పెట్టుబడిని అందించిదని ఆయన ఈరోజు ముంబైలో రిజర్వ్ బ్యాంకు 90వ వార్షికోత్సవ కార్యక్రమంలో చెప్పారు. ప్రపంచంలో భారత రిజర్వు బ్యాంకు వృత్తి ధర్మానికి, నిబద్ధతకు పెట్టింది పేరని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ఈ దశాబ్దం ఒక సాధనగా ఉందని నరేంద్రమోదీ అన్నారు. కాగా, ఆయన ఈరోజు ముంబైలో ఒక రోజు పాటు పర్యటిస్తున్నారు. 1935 ఏప్రిల్ ఒకటవ తేదీన తన కార్యకలాపాలను ప్రారంభించిన భారత రిజర్వ్ బ్యాంక్ 91 సంవత్సరంలోకి ఈరోజు అడుగుపెడుతోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ , ఆర్థిక శాఖ సహాయ మంత్రులు భగవత్ కిషన్ రావు కరాడ్ , పంకజ్ చౌదరి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తి కాంతా దాస్ కార్యక్రమంలో మాట్లాడారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నా థ్ షిండే , ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్ , వివిధ బ్యాంకులు , పరిశ్రమల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

NSD

**REV PM-KATCHATHEEVU**

కచ్చ తీవు ద్వీపం అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మో దీ ఈరోజు డిఎంకెని తీవ్రంగా విమర్శించారు. తమిళనాడు ప్రయోజనాలను పరిరక్షించేందుకు ఆ పార్టీ ఏమీ చేయలేదని ఆయన ఆరోపించారు. కచ్చతీవు అంశానికి సంబంధించి వె లుగులోకి వస్తున్న కొత్త సమాచారం బట్టి డీఎంకే ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నట్లు తెలుస్తోందని మోదీ సామాజిక మాధ్యమంలో ఆరోపించారు. భారత్ శ్రీలంక దేశాల మధ్య 1974లో కుదిరిన ఒప్పందం ప్రకారం, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చతీవు ద్వీపాన్ని శ్రీలంకకు అప్పగించింది. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం కరుణానిధికి అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఈ అంశం పైన సమాచారం ఇచ్చారని , ఈ ఒప్పందాన్ని డిఎంకే బహిరంగంగా వ్యతిరేకించినప్పటికీ కరుణానిధి లోపాయికారిగా ఇందిరాగాంధీతో కుమ్మక్కయ్యారని మీడియాలో వచ్చిన

కథనం గురించి నరేంద్ర మో దీ ప్రస్తావించారు. కచ్చతీవుకి సంబంధించి కాంగ్రెస్ , డీఎంకె నిర్లక్ష్యం వల్ల పేద మత్స్యకారుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రధానమంత్రి అన్నారు. కాగా, కొత్త ఢిల్లీలో ఈ ఉదయం ఈ విషయంపైచి మీడియా సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు, విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ మాట్లాడుతూ... తమిళనాడులోని అధికార పార్టీ డీఎంకె కచ్చతీవుని శ్రీలంక కు అప్పగించడాన్ని ప్రశ్నిస్తోందనీ, ఆ సమయంలో తమని కేంద్ర ప్రభుత్వం సంప్రదించలేదని ఆరోపిస్తోందని అన్నారు. కానీ, నిజానికి డీఎంకెకి ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం ఉందని డాక్టర్ జై శంకర్ తెలిపారు.

**NSD**

**PM-SIVAKUMARA**

ఆధ్యాత్మిక వేత్త, విద్యావేత్త డాక్టర్ శివకుమార స్వామి గళు జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాళులర్పించారు. డాక్టర్ స్వామి గళు సమాజానికి నిస్వార్థమైన, సత్యవంతమైన కరుణా దృష్టితో సేవ చేశారని ఆయన చేసిన సేవలు అసాధారణమైనవని ప్రధానమంత్రి కొనియాడారు. లక్షలాధి మందికి ఆయన విద్యా, ఆరోగ్య రక్షణ కల్పించారని, సామాజిక సంక్షేమానికి కృషి చేశారని సంతాప సందేశంలో పేర్కొన్నారు.

**NSD**

**BJP-MANIFESTO MEETING**

భారతీయ జనతా పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటి సమావేశం ఈ ఉదయం నుంచి కొత్త ఢిల్లీలో జరుగుతోంది. రానున్న లోక్ సభ ఎన్నికలకు ఈ కమిటీ మ్యానిఫెస్టోను ఖరారు చేస్తుంది. కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని 27 మంది సభ్యుల ఈ కమిటీలో పియూష్ గోయల్ కూడా కో కన్వీనర్ గా ఉన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం ఈరోజు జరుగుతుంది. ఈ సమావేశంలో తెలంగాణలో లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేస్తారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సీనియర్ నేత సోనియా గాంధి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తదితరులు పాల్గొంటారు.

**NSD**

**MP-POLLING UPDATE**

మధ్యప్రదేశ్ లో లోక్ సభ మొదటి విడత ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగిసింది. ఈనెల 19వ తేదిన జరిగే మొదటి విడత ఎన్నికల్లో రాష్ట్రంలో ఆరు స్థానాలకు  పోటీ చేసే అభ్యర్థుల వివరాలు స్పష్టం అయింది. రెండవ విడత ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ కొనసాగుతోంది. ఈ విడత ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేయడానికి గురువారం చివరి తేది. కాగా, రాష్ట్రంలో మొదటి విడత ఎన్నికలకు 88 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు. వీరిలో ప్రముఖులు కేంద్ర మంత్రి ఫగన్ సింగ్ కులస్తే, మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్ కుమారుడు నకుల్ నాథ్, తదితరులు ఉన్నారు. కాగా, రాష్ట్రంలో ఏప్రిల్ 19 ఉదయం 7 గంటల నుంచి జూన్ 1వ తేది సాయంత్రం 6.30 గంటల వరకు ఎటువంటి ఎగ్జిట్ పోల్స్ ప్రకటించరాదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి అనుపమ్ రాజన్ నిషేధం విధించారు.

**NSD**

**CHHATTISGARH-MAOIST KILLED**

చత్తీస్ గడ్ లో సుక్మా జిల్లా బస్తర్ డివిజన్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో ఒక మావోయిస్ట్ చనిపోయాడు. తెట్ మడుగు ప్రాంతంలో కోబ్రా బెటాలియన్, జిల్లా రిజర్వ్ దళం సంయుక్త బృందం జరిపిన గాలింపులో ఈ సంఘటన జరిగింది. సంఘటనా స్థలంలో ఆయుధాలు, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సుక్మా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కిరణ్ చౌహన్ తెలిపారు.

**NSD**

**FM-TAX**

ఈరోజు నుంచి ప్రారంభమవుతున్న ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి కొత్త మార్పులు ఉండబోవని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. పన్ను విధానంలో కొత్త మార్పులు వస్తాయని సామాజిక మాధ్యమంలో తప్పుడు వార్తలు ప్రచారం జరగడాన్ని ఖండించింది. కొత్త పన్ను విధానం ప్రదానంగా వ్యక్తులు, కంపెనీయేతర సంస్థలకు వర్తిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరం నుంచి ఇది వర్తిస్తుందని, ఈ కొత్త పన్ను

విధానంలో పన్ను రేట్లు తక్కువగా ఉన్నాయని వివిధ మినహాయింపుల ప్రయోజనం ఉందని వివరించింది. జీతం నుంచి 50 వేల రూపాయలు, కుటుంబ ఫించన్ నుంచి 15 వేల రూపాయల కోత ఉండబోదని స్పష్టం చేసింది. 2024-25 ఎస్సెస్ మెంట్ సంవత్సరంలో రిటర్నులు దాఖలు చేసే వరకు కొత్త పన్ను విధానం నుంచి తప్పుకునే వెసులుబాటు కూడా ఉందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

NSD

**COURT-KEJRIWAL**

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంలో మనీ లాండరింగ్ కేసుకి సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ను ఢిల్లీ కోర్టు ఈ నెల 15వ తేదీ వరకు న్యాయ నిర్బంధానికి పంపింది. ఈ కేసుకి సంబంధించి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ మార్చి 21వ తేదీన అరవింద కేజ్రీవాల్ ను అరెస్టు చేసిన సంగతి శ్రోతలకు తెలిసిం దే. ఈడి కస్టడీ ముగియడంతో కోర్టులో ఆయనను హాజరు పరచగా రౌజ్ అవెన్యూ కోర్టు ప్రత్యేక సిబిఐ జడ్జ్ కావేరి బవేజా ఆయనకు జ్యుడిషియల్ కస్టడీ విధించారు. అంతకుముందు గత నెల 22వ తేదీన విచారణ న్యాయస్థానం ఢిల్లీ ముఖ్యమంత్రిని ఆరు రోజుల పాటు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కస్టడికి పంపి ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఆ కస్టడీని పొడిగించింది. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేతైన కేజ్రీవాల్ అంతకుముందు తనకు ఈడి జారీ చేసిన తొమ్మిది సమన్లను విస్మరించారు. ఈ కేసుకి సంబంధించి పార్టీ నాయకులు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ ఇప్పటికే న్యాయ నిర్బంధంలో ఉన్నారు.

NSD

**PUNJAB-WHEAT PROCUREMENT**

పంజాబ్ లో రబీ మార్కెటింగ్ సీజన్ లో ధాన్యం సేకరణ ఈరోజు ప్రారంభమైంది. ఇందుకోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో 35.07 లక్షల హెక్టార్లలో గోధుమ సాగు చేయగా, 161.30 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమ దిగుబడి అందుతుందని అంచనా వేస్తున్నారు. కాగా, 30,776.36 కోట్ల రూపాయల మేరకు నగదు పరపతి అవసరం ఉండగా, ఇందులో 27 వేల కోట్ల రూపాయలకు పైగా ఈనెలలో అందిస్తున్నారు. రాష్ట్రంలో

1908 రెగులర్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పంజాబ్ మండీ బోర్డ్ తెలిపింది. ఈ కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేపడతారు. ధాన్యం సేకరణ సమయంలో రైతులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలని డిప్యూటి కమీషనర్ లకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

**NSD**

**SADANAND-NEW NIA CHIEF**: సీనియర్ ఐపీఎస్ అధికారి సదానంద్ వసంత్ దాతే జాతీయ దర్యాప్తు సంస్థ అధిపతిగా బాధ్యతలు స్వీకరిస్తారు . నిన్న ప్రస్తుత అధిపతి దినకర్ గుప్తా పదవి విరమణ చేయడంతో 1990 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన సదానంద దాతే ఈ బాధ్యతలు చేపడుతున్నారు.

NSD

**SWATI FSP-I 01.04.2024**

**REV PM-MUMBAI VISIT (EARLY)**

Prime Minister Narendra Modi today said, the transformation of Indian banking sector is a case study. He said, the government infused capital of 3.5 lakh crore rupees in PSU banks for their revival. Mr Modi was addressing addressing the commemoration ceremony of the 90 years of the Reserve Bank of India in Mumbai. Mr Modi is on a day-long visit to the city. Prime Minister Modi has said, the Country's GDP is dependent on coordination between monetary and fiscal policies. He said, RBI is known in the world for its professionalism and commitment. He said, the central bank has been able to stabilise G-sec yields despite monetary tightening and has also been successful in anchoring inflationary expectations. The Prime Minister asserted that this decade is key for achieving Viksit Bharat.

Union Finance Minister Nirmala Sitharaman and Ministers of State for Finance Bhagwat Kishanrao Karad and Pankaj Chaudhary also participated in the programme. Speaking on the occasion, RBI Governor Shaktikanta Das said, the Reserve Banks' evolution as an institution has been closely intertwined with the development of the Indian economy. He said, from being a central bank primarily concerned with allocation of scares resources during the planning period, the RBI has transitioned into being an enabler for the market economy. Maharashtra Chief Minister Eknath Shinde and Deputy Chief Ministers Devendra Fadanvis and Ajit Pawar and representatives of various banks and industry also

took part in event. The Reserve Bank of India (RBI) commenced its operations on 1st of April in 1935.

<><><> **NET/1143 HRS.**

**SWATI FSP-I 01.04.2024**

**COURT-KEJRIWAL**

A Delhi Court today sent Delhi Chief Minister and Aam Aadmi Party leader Arvind Kejriwal to judicial custody till 15th of this month in the money laundering case related to the alleged liquor policy scam. The AAP leader was arrested on 21st March by the Enforcement Directorate (ED). Special CBI judge Kaveri Baweja of the Rouse Avenue Court passed the order after Chief Minister Kejriwal was produced in court on the expiry of his ED custody. Earlier, on 22nd of last month, the trial court remanded him to six-days of ED custody, which was extended further by four days. The AAP leader had skipped nine summons issued to him by ED. Aam Aadmi Party leaders Manish Sisodia and Sanjay Singh are also accused in the case and are presently in judicial custody.

<><><>**NET/1157 HRS.**

**MP-POLLING UPDATE**

In Madhya Pradesh, after the completion of nomination process for the first phase of Lok Sabha polls, the number of candidates for six seats going to polls in this phase on 19th of this month, has become clear. The state will be witnessing four phase polling for 29 Lok Sabha seats. Meanwhile, the filing of nomination papers for the second phase is underway in the state. Thursday is the last day for filing of nominations for this phase. More from our correspondent:

**(V/C : SANJEEV SHARMA)**

***In Madhya Pradesh, a total of 88 candidates are in the fray for the first phase of Lok Sabha elections on six seats. Some of the prominent candidates include Union Minister Faggan Singh Kulaste from Mandla and Nakul Nath, son of former Chief Minister Kamal Nath from Chhindwara. In Madhya Pradesh, 8 nomination papers have been filed in the second phase so far. Voting for the first phase in the state will be held on 19 April and for the second phase on 26 April. Meanwhile, Chief Electoral Officer Anupam Rajan has completely banned any kind of exit poll in the state from 7 am on 19 April to 6:30 pm on the first of June. Sanjeev Sharma, Akashvani News, Bhopal.***

**FM-TAX**

The Finance Ministry has clarified that no new changes are set to take place in the financial year beginning today. It refuted the misleading information circulating on certain social media platforms

regarding the new tax regime. The Ministry said that the new tax regime primarily applies to individuals, other than companies and firms. It is applicable as a default regime from the Financial Year 2023-24. Under the new tax regime, tax rates are significantly lower and the benefit of various exemptions and deductions such as 50,000 rupees from salary and 15,000 rupees from family pension are not available as they were in the old regime. The Ministry said, the new tax regime is the default tax regime, however the tax payers can choose the tax regime that they think is beneficial to them.

The Ministry further said that the option to opt out from the new tax regime is available until the filing of returns for the Assessment Year 2024-25. Eligible individuals without any business income will have the option to choose the regime for each financial year. It said those individuals can choose new tax regime in one financial year and old tax regime in another year and vice versa.

**SWATI/SK FSP-I 01.04.2024**

**PUNJAB-WHEAT PROCUREMENT**

In Punjab, the procurement for Rabi Marketing Season is beginning from today. All necessary arrangements have been made by the government in this regard. We have a report:

**(V/C : SHISHU SHARMA SHANTAL)**

***This time wheat has been sown in 35. 07 Lakh Hectare areas in the state which is likely to result in 161.30 Lakh Metric Tonne yield. The Cash Credit Limit to the extent of Rs. 30,776.36 Crore is needed, out of which more than Rs. 27 thousand crore has been received for April. The balance amount for the month of May would be received soon. The Punjab Mandi Board has announced 1908 regular purchase centres which has been allotted to the various agencies as per the advice of procurement agencies. The government has directed the Deputy Commissioners to ensure that the farmers face no hassles during the procurement. Apart from robust mechanisms for procurement in the mandis, special attention should be made to the basic facilities and there must be prompt payment to the farmers. Shishu Sharma Shantal, Akashvani News, Jalandhar***

**<><>SHISHU SHARMA SHANTAL/JALANDHAR/MAIL/0720**

**SWATI FSP-I 01.04.2024**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast enhanced rainfall and thunderstorm activity over Northeast India till Thursday. Heavy

rainfall and snowfall is likely to occur over Arunachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura for the next two to three days. The weather department also forecast that two western disturbances are likely to affect the Himalayan region till 5th of this month. Under its influence, isolated to scattered rainfall or snowfall with thunderstorms and lighting are very likely over Jammu and Kashmir, Ladakh, Muzaffarabad, Himachal Pradesh, and Uttarakhand till 6th of April. Whereas, the parts of Punjab, Haryana and Chandigarh to witness light rainfall till 5th of April.

The weather department has also predicted heat wave conditions over Madhya Pradesh, Vidarbha, North Interior Karnataka, and Telangana during the next three days. Hot and humid weather is likely to prevail over Rayalaseema, Coastal Andhra Pradesh, Kerala, Tamil Nadu, Puducherry and Odisha. Meanwhile, the IMD forecast strong winds and a partly cloudy sky in Delhi. The maximum temperature is expected to hover around 34 degrees Celsius.

**<><>PALLAVI/0749**

**SWATI/SK FSP-I 01.04.2024**

**CHHATTISGARH-MAOIST KILLED**

In Chhattisgarh, a Maoist was killed in an encounter with security forces in Sukma district of Bastar division today. The exchange of fire took place during the search operation by a joint team of CoBRA battalion and District Reserve Guard in Tetmadgu area. Superintendent of Police of Sukma district Kiran Chauhan said, arms and ammunition were also recovered from the spot.

**<><>VIKALP SHUKLA/CHHATTISGARH/MAIL/1046**

**SWATI FSP-I 01.04.2024**

**REV PM-KATCHATHEEVU**

Senior BJP leader and Prime Minister Narendra Modi today criticised the DMK over the Katchatheevu island issue alleging the party did nothing to safeguard the interests of Tamil Nadu. In a social media post, Mr Modi alleged that new details emerging on Katchatheevu issue have completely unmasked the DMK's double standards. An agreement was signed between India and Sri Lanka in 1974 under which the Island of Katchatheevu was given to Sri Lanka by the then Congress government. Prime Minister Modi was referring to a media report which claimed that the then State Chief Minister M. Karunanidhi was taken into

confidence by the then Prime Minister Indira Gandhi on the issue and he had given his concurrence to the agreement despite DMK's public posturing against the deal. Mr. Modi alleged that Congress and DMK are family units and they only care that their own sons and daughters rise. He added that their callousness on Katchatheevu has harmed the interests of poor fishermen and fisherwomen in particular. Briefing media in New Delhi this morning, senior BJP leader and External Affairs Minister Dr. S Jaishankar also hit out at DMK over the issue. He said the ruling party in Tamil Nadu questions handing over Katchatheevu to Sri Lanka and claims that Tamil Nadu government was not consulted at that time but fact is it was kept fully informed. He said both Congress and DMK have approached this matter as though they have no responsibility.

**<><><><>DIWAKER/1109**

**SWATI FSP-I 01.04.2024**

**PM-SIVAKUMARA**

Prime Minister Narendra Modi paid tributes to spiritual leader, and educator Dr. Sree Sree Sree Sivakumara Swamigalu on his birth anniversary today. In a social media post, Mr. Modi said, Dr. Swamigalu has made unparalleled contributions towards community service, embodying the true spirit of selflessness and compassion. He said, Dr. Swamigalu’s work in education, healthcare and social welfare has touched millions of lives, and set a profound example of dedication and humanitarian service.

**<><><>BHUPENDRA/1127**

**SWATI FSP-I 01.04.2024**

**BJP-MANIFESTO MEETING**

The meeting of BJP's Election Manifesto Committee is underway at party headquarters in New Delhi. The committee will finalise the party's manifesto for the ensuing Lok Sabha polls. It is the first meeting of the 27 member committee headed by Senior BJP leader and Union Minister Rajnath Singh. Senior party leader and Union Minister Nirmala Sitharaman is the convener while another leader Piyush Goyal is the Co-convenor of the panel. Meanwhile, the Congress' Central Election Committee is also meeting in New Delhi to decide the name of the candidates for the Lok Sabha elections in Telangana. Party President Mallikarjun Kharge, senior party leader Sonia Gandhi, Telangana Chief Minister Revanth Reddy and others are present in the meeting.

**<><><><>DIWAKER/1126**